## కాలమ్ దాటని కథ

ఒక వాదస్తపు లెక్కల ప్రొఫెసర్ తన కారును మరో కారు ఢీ కొన్నదంటూ కోర్టులో కేసు వేశాడు. మేజిస్ట్రేటు ముందు కేసు విచారణ ప్రారంభమైంది! నష్టపరిహారం ఎంతివ్వాలన్నది తేలలేదు! ప్రొఫెసర్ బోనులోకి రాగానే, పబ్లిక్ ప్రాసిక్యూటర్ "మీ కారును గుద్దిన కారు నెంబరు ఎలా గుర్తుపెట్టుకోగలిగారు?" అన్నాడు.

మామూలుగా అయితే గుర్తుపెట్టుకోవడం కష్టమే! కాని... ఆ రోజు... నా కారును ఢీకొన్న కారు... నెంబరులోని మొదటి రెండంకెలు మా ఆవిడ వయస్సు, తరువాతి రెండంకెలు నా వయస్సు! అందుకే గుర్తుంది!" అన్నాడు లెక్కల ప్రొఫెసర్.

"మీ వయసెంత?" అడిగాడు పబ్లిక్ ప్రాసిక్యూటర్.

### పజిల్ - పజిల్



"భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సంవత్సరం చివరి రెండంకెలకు మూడు కలపండి" అన్నాడు ప్రొఫెసర్.

"మరి మీ ఆవిడ వయసు?" అడిగాడు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మళ్ళీ.

"భారత దేశ స్వాతంత్ర్యం వచ్చిన సంవత్సరంలో మొదటి రెండంకెలను రెట్టింపు చేయండి!" చెప్పాడు ప్రొఫెసర్.

"అబ్బబ్బ... ఆ పజ్లింగ్ సమాధానాలెందుకు... ఆ అంకెలేవో సరిగా చెప్పొచ్చుగా!" అన్నాడు మేజిస్ట్రేట్ అర్థంకాక.

"మై లార్డ్! ఇది ప్రొఫెసర్ తప్పు కాదు! వీరీ మధ్య తెలుగు నవలలు సీరియల్స్ పత్రికలలో చదువుతూ వుండి వుంటారు!" అన్నాడు ప్రొఫెసర్ని సమర్థిస్తూ పబ్లిక్ ప్రాసిక్యూటర్.

— ఎం.డి. సౌజన్య

గాబట్టి, మనలో మనకెందుకు జగడాలు, చుట్టూ పక్కా ఎంటే నవ్వులాడుకుంటారని గమ్మున్నే వుండినా." అనింది నీల. ఈ మాట అవడానికి నీలకే మనసొప్పింది గాదు. కానీ సరోజ నోరణచడానికి ఈ మాత్రం మాట అనినా తప్పు లేదనిపించింది.

ఈ మాట నీల నోటి నుంచి వినిన సరోజ గొర్రెను కొరకబోతున్న గొల్లవాని వలె - ఉగ్రం వచ్చింది. ఆమె కోపంతో గసపోసుకుంటూ, "పాపంపుణ్యంతెలవకుండా మాట్లాడొద్దు. పరగడుపున్నే బొంకొద్దు. నేనంటే గొడ్డు ముండను. నువ్వు నా మాదిరి పుత్ర మనిషివి గాదు. నోటికి తలుపూ, దాలముందరమూ (ద్వారబంధం) లేవు గదాని నోరును యిష్టం వచ్చినట్టు పిచిచెయ్యొద్దు. ఇట్టా కానీ గానీ మాటలు మాట్లాడినావంటే నీ ఇద్దరు బిడ్డలు నీ మొకాన వుండరు!" - శాపం పెట్టింది.

సరోజ - బిడ్డల ప్రస్తావన ఎత్తి శాపం పెట్టడంతో నీల మనిషి గాకుండా పోయింది. ఆమె వొళ్ళంతా కోపంతో వొణికింది.

"మెంటికతో సమానమైన చింతకాయలకు - నా బిడ్డలు నా మొకాన వుండరా! ఎంత మాట అన్నావే కర్మురాలా! నన్ను అక్క అను. వినుకుంటా. నా బిడ్డల మాట ఎత్తితే వూరుకోనే గొడ్డు నా సవితీ! నేనిప్పుడు పెరుకొచ్చిన చింతకాయల్లో సగం తీస్కో. అంతేగాని నా బిడ్డల ప్రస్తావన నీకేలనే ఈ (పో)వవు ముండా! నా బిడ్డకూ నీకూ ఏమి సమందం వుండాదే? ఏ దినమన్నా నా బిడ్డను పిలిచి నీ చేత్తో అంత తుంచి పెట్టినావా? నా బిడ్డల్ని ఎందుకొక మాట అంటావే పటంగి (వేశ్య) దానా?" - నీల మొగుడు సిద్దమనాయుడు ఉలిక్కిపడి లేచినాడు. "మన బిడ్డలు మన మొకాన వుండరంట. నీ వొదిన - ఆ పతివ్రత శిరోమని - శాపిని బెట్టింది." అని చెప్పింది నీల గసపోసుకుంటూ. సిద్దమనాయుడు ఈ రగరాదు ఎందుకు వచ్చిందో కొంచేపట్లోనే అర్థం చేసుకోగలిగినాడు. నిరుడు చింతకాయలకాలంలో కూడా ఈ మాదిరి జగడమే జరిగింది.

అనరాని మాట అనినందుకు గాను సరోజ పిల్లి మాదిరి అయిపోయింది. 'గొడ్రాలు ముండను. బిడ్డల్ని అనవసరంగా అంటినే!' అనుకొని ఆమె మధనపడింది. 'నేను మాత్రం అనాలని అంటినా! అది నన్నే దొంగను జేసేసరికి కోపంలో నోరు జారితిని బిడ్డలు ఎవురికైనా ఒకటే గదా! రేపు నేను చచ్చినా, నా మొగుడు చచ్చినా ఆ బిడ్డలే గదా తలగొరివి పెట్టాల.' - సరోజకు కోపం పోయి, చింతకాయల సంగతే మరిచిపోయింది.

ఈ లోగా సిద్దమనాయుడు పెండ్లాంతో అన్నాడు: "ఆమె అన్నంత మాత్తరాన్నే మన బిడ్డలు మన మొకాన వుండకుండా చచ్చిపోరులే. ఆమె ఎన్నయినా అంటాది. ఆమెకు నోటి మీద జానడెత్తు'కొవ్వు' బట్టింది -". నిద్దర లేచీ లేవగానే ఈ రగడ వివడంతో ఆయన వొళ్ళును సోదీనంలో పెట్టుకోలేకపోయినాడు. అంతమాట అనిన మొగుడ్ని నీల గొణిగి, 'బాగనే మాట్లాడతా వుండావులే. గమ్మునుండు." అని కోపంగా మోచేత్తో పొత్తికడుపున కుమ్మింది. "వొదిన తల్లితో సమానం గదా. ఈ రోజుతో కాదనుకునేస్తామా! అంతమాట అనొచ్చా! నీ నోట్లో వుండు పుట్ట." అని ఇంకా మెల్లంగా గొణిగి నీల సిద్దమనాయుడ్ని ఇష్టం వచ్చినట్టు గిల్లి పెట్టేసింది. అప్పటిగ్గానిసిద్దమనాయుడికి తప్పు తెలిసి రాలేదు.

"ఒరే, సిద్దా తెల్లారి లేచి ఒకరి మొకాలు ఒకరు మాసుకోవద్దా ! మాటలు కొంచెం చిన్నంగా రానీరా నాయినా!" అని కేశవులునాయుడు అంటూ వుంటే సిద్దమనాయుడు అక్కడే వుండడానికి మొకం లేక మంచం దిగి వీది గుండా నడుచుకుంటూ పోయినాడు.

మరిది అన్న మాటకు సరోజకు కోపం రాలేదు. 'బిడ్డల మీద నేను నోరు జారినట్టే ఆ అబ్బ వొదిన మీద నోరు జారినాడు." అనుకొనింది.

- ఇదంతా వింటూనే వుండిన సుందరమ్మ పెద్ద కొడుకు కేశవులునాయుడితో, "ఒరేయ్, పెదబ్బా ఆ చింత కాయలు మనసల మానాలు తీసేటట్టుండాయి. తెల్లారంగానే ఆ మాకెక్కి కొమ్మల్ని వూగించెయ్యండి. కాయల్ని చెరిసగం పంచుకోనీయండి. ఎందుకు రానీ పోనీ తగరార్లు, వూళ్ళో బైసాట్లు (అవమానం)" కడమాటగా చెప్పింది.

## 2

నీల ఇంట్లో పాచి పనంతా చేసేసింది. గొడ్ల కొట్టంలోని పేడా చెత్తా తోసి చింతచెట్టుకాడ దిబ్బలో వేసేసి వచ్చింది. అంత ముగ్గు పిండిని నోట్లో వేసుకొని పండ్లు తోముకొనింది. పెళ్ళో మొకం కడుక్కొని, దీ(పం)గూడు లో వున్న అరిచేతెడు అద్దాన్ని తీసుకొనింది. అద్దంలో మొకం మాసుకుంటే నీలకుముక్కు కనబడింది గాదు. 'కడుపు మంట పోయి నవ్వు వస్తుంది, ఈ అద్దాన్ని జూస్తే' - అనుకొని పైట కొంగుతో అద్దం తుడచింది. ఆ అద్దానికి వెనక వైపున వుండే ఎర్రటి అద్దకం అక్కడక్కడా పోయింది. అది పేరుకు అద్దంగా యింట్లో వుండాదే గాని సరిగ్గా మొకం అగుపడే చావదు. నీల గుండ్రటూటంగా పెద్ద బొట్టు పెట్టుకొనింది.

నీలకు ఎంత లేదన్నా ముప్పై సమ్మచ్చరాలుంటాయి. మనిషి బలే నలుపు. ఎత్తు మితంగా వుంటే నీల నాజ్జైంగా వుండును. ఇంకొంచెం లావెక్కిందంటేమనిషి వికారంగా కనిపించును. మనిషికి తగినట్టుగానే వెంట్రుకలు కూడా వుండాయి. అయిదారేండ్లకు ముందర ఆమె తమ్ముడి పెండ్లయినప్పుడు వేసుకొనింది జడ. పాదుగును జూసి పెండ్లికి వొచ్చిన ఆడోళ్ళందురూ-'అది సవరమా ఏమి? ఎంత? యాడ కొంటివి?' అని కూడా అడిగినారు. అంతే. ఆరోజు వేసుకున్న జడే. మళ్ళీ ఈనాటికీ వేసుకోదు.సదా కొప్పుముడే. ఇద్దరు బిడ్డల తల్లయిపోయి నాక యింకెందుకు జడ? ఆ బిడ్డలు తలల్లోకి చమురు లేక బి(ఈ)సురోమంటా వుంటే మనం వేసుకొన్న జడ ఎవురు జూసేదానికి? - అనుకొని ఆమె జడ వేసుకోవడం మానేసింది.

మొకం కడుక్కొని తడితడిగా వచ్చిన కొడుక్కి పైటకొంగుతో మొకం తుడిచింది. వాడి పేరు ఆర్ముగం నాయుడు. మూడు మైళ్ల దూరాన వుండే ఆ యిస్కూల్లో ఎనిమిదో తరగతి చదువుకుంటా